క్లుప్తంగా...

కిషన్‌రెడ్డికి సన్మానం



కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కిషన్‌రెడ్డిని గురువారం రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేవైఎం రాష్ట్ర నాయకుడు బొక్క బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కిషన్‌రెడ్డిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బొక్కబాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి సారథ్యంలో రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు.

నార్సింగి కమిషనర్‌గా సురేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసిన సురేందర్‌రెడ్డి

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్‌గా సురేందర్‌రెడ్డి నియామకమయ్యారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న సత్యబాబును జీహెచ్‌ఎంసీకి బదిలీ చేయగా జీహెచ్‌ఎంసీలో పనిచేస్తున్న సురేందర్‌రెడ్డిని నార్సింగికి బదిలీ చేశారు. గురువారం సురేందర్‌రెడ్డి ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం బాధ్యతలు తీసుకుంటారని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ట్రాఫిక్ ఉల్లంఘనులకు జైలు

శంషాబాద్ రూరల్: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన నలుగురికి రాజేంద్రనగర్ కోర్టు గురువారం జైలుశిక్షతో పాటు జరిమానా విధించింది. మద్యం తాగి వాహనాలు నడపడం, లైసెన్సు లేకుండా, రద్దు చేయబడిన లైసెన్సుదారుడు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వీరికి 3–5 రోజుల వరకు జైలుశిక్షతో పాటు రూ.4 వేల నుంచి రూ.8వేల వరకు జరిమానా విధించారు.

వరల్డ్ జూనోసిస్ డే



శునకానికి వ్యాక్సిన్ వేస్తున్న ఉపకులపతి

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని పీవీ నర్సింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయంలో గురువారం వరల్డ్ జూనోసిస్ డే (యాంటి రేబిస్ వ్యాక్సినేషన్ డే) ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని క్లినికల్ కాంప్లెక్స్‌లో విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ వంగూరి రవీందర్ రెడ్డి శునకాలు, పిల్లులకు వ్యాక్సిన్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ రఘునందన్, ప్రిన్సిపల్ డాక్టర్ ఉదయ్ కుమార్, క్లినికల్ కాంప్లెక్స్ హెడ్ డాక్టర్ రామచంద్రారెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్‌సింగ్, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటింటికీ బీజేపీ

శంషాబాద్ రూరల్: మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం పార్టీ నాయకులు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. 14వ వార్డు హుడా కాలనీలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎం.మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు ఎం.విజయభాస్కర్‌రెడ్డి, ఎం.రాజిరెడ్డి, వంశీయాదవ్, జ్ఞానేశ్వర్, ఎం.ధనపాల్ రెడ్డి, వినోద్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజల్లో పాల్గొన్న వైస్ చైర్మన్ గోపాల్

శంషాబాద్ రూరల్: మున్సిపల్ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీలో నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.గోపాల్, నాయకులు బి.వెంకటేష్, బి.రవి పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీరు కమిషనర్‌గా శరత్‌చంద్ర

బండ్లగూడ: గండిపేట్ మండలం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా శరత్‌చంద్ర నియమితులయ్యారు. గతంలో వికారాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయనను బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ కమిషనర్‌గా ఉన్న వేణుగోపాల్‌రెడ్డిని ఫీర్జాదిగూడకు బదిలీ చేశారు.

గుంతల్.. చింతల్..!

- అస్తవ్యస్తంగా మారిన రోడ్లు
- ఇష్టానుసారంగా రోడ్లను తవ్వి వదిలేస్తున్న వైనం
- గుంతలతో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు



మ్యాన్‌హోల్స్ వద్ద ప్రమాదకరంగా..

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ద్వారకానగర్ నుంచి పాత గ్రామపంచాయతీ వరకు రోడ్డు మధ్యలో తాగునీటి పైపులైన్ పనులు చేపట్టి 8 నెలలు గడుస్తున్నా.. రోడ్డు మరమ్మతు పనులు మాత్రం చేయడం లేదు.

ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి..

ఇటీవల కురుస్తున్న వర్షాలకు గతంలో తాగు నీటి పైపులైన్ పనులు చేపట్టిన రోడ్డు భాగం పూర్తిగా చెడిపోయి అడుగడుగునా.. గుంతలమయంగా మారడంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి వెంట వెళ్లాలంటే ఎప్పుడు..? ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు వాపోతున్నారు.

అధ్వానంగా రోడ్డు..

గత 8 నెలలుగా ఈ రోడ్డు దుస్థితి ఇదే విధంగా కొనసాగుతోంది. తరచూ రోడ్డు ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారింది. నిత్యం ఇదే మార్గంలో ప్రయాణించే ప్రజాప్రతినిధులు ప్రమాదాలకు నిలయంగా

నిత్యం రద్దీతో పలు కాలనీలకు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతర్గత రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ప్రమాదాల పాలవుతున్నారు.

మారిన ఈ రోడ్డు దుస్థితిని చూస్తున్నా.. ఏమాత్రం స్పందించక పోవడం గమనార్హం.

ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకాలు..

కార్పొరేషన్ పరిధిలో అధికారుల ఉదాసీనత వైఖరితో రోడ్ల తవ్వకాలు ఇష్టానుసారంగా మారాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవసరం కోసం రోడ్డును తవ్వాలంటే అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి. కానీ బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో డ్రైనేజీ, తాగునీటి పైపులైన్‌ల కోసం రోడ్లను తవ్వేస్తూ.. మట్టిని



తవ్వి వదిలేసిన రోడ్డును పరిశీలిస్తున్న ప్రేమ్‌గౌడ్

పోసి చేతులు దులిపేసుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో మట్టి కుంగిపోయి రోడ్డంతా గుంతలుగా మారడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురౌతున్నారు.



కాళికానగర్‌లో గుంతలమయంగా మారిన రోడ్డు

అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు..

తాగునీటి పనుల కోసం తవ్వకాలు జరిపి 8 నెలలు కావొస్తున్నా.. ద్వారకానగర్ నుంచి పాత గ్రామ పంచాయతీ వరకు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టడం లేదు. రోడ్డంతా గుంతల మయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై పలు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులకు పలుసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుంది. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరుతున్నాం.

– ప్రేమ్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు

కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌ను కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ వెల్లడించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ మహేందర్‌గౌడ్ అధ్యక్షత నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా ప్రగతి సాధిస్తున్నామని, మౌలిక వసతుల కల్పన, రోడ్ల, డ్రైనేజీలు కార్పొరేషన్‌లో నెలకొన్న పలు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదు అందించిన వెంటనే అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. కమ్యూనిటీహాల్స్ అభివృద్ధికి రూ.2.40 కోట్లు, సీసీ రోడ్లు, యూజీడీ, పార్క్స్, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ. 46 కోట్ల కోసం తీర్మానం చేయగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, శ్రీలతసురేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, తలారీ చంద్రశేఖర్, శ్రవంతి నరేందర్, పద్మావతిపాపయ్యయాదవ్, అనిత వెంకటేష్, శ్రీనాథ్‌రెడ్డి, ముద్దం రాము, పాల్గొన్నారు.

మొఘల్ థీమ్ పార్కు పనులకు శంకుస్థాపన



మొఘల్ పార్క్ శంకుస్థాపన చేస్తున్న మేయర్

రాజేంద్రనగర్: నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు వివిధ రకాల థీమ్‌లతో పార్కులను ఏర్పాటు చేస్తున్నామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ గోల్డెన్ హైట్స్ కాలనీలో రూ.224 లక్షలతో నిర్మించనున్న మొఘల్ థీమ్ పార్కు పనులకు స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ అర్చన జయప్రకాష్‌లతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరంలోని 985 పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 500 పార్కులను అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్, రజనీకాంత్ గౌడ్, జోనల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ జగన్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ 'హాథ్ సే హాథ్ జోడో యాత్ర'



యాదవమిత్ర కాలనీలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బండ్లగూడ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలన్నీ పరిష్కారమవుతాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వికాస్‌నగర్ కాలనీ, యాదవమిత్ర కాలనీ, సాయిబాబాకాలనీ, అరుణోదయ కాలనీ, బ్యాంక్ కాలనీ, గాయత్రీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి, అంకం శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్, తలారీ ప్రేమ్‌కుమార్, అద్నాన్, ప్రవీణ్‌ముదిరాజ్, ఈదమ్మ కృష్ణరెడబ్బి, రమేష్‌యాదవ్, రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి 'వార్డు' వ్యవస్థ

నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి



కంప్యూటర్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తున్న మేయర్ విజయలక్ష్మి

రాజేంద్రనగర్: ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు వార్డు వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డి) వద్ద ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ వార్డు కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేసి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆరా తీశారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే దశల వారీగా పరిష్కరించాలని లేని పక్షంలో బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గార్బేజీను ఎప్పటికప్పుడు తొలగించి ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలించాలని తెలిపారు. చెత్తను కాల్చకుండా, క్షేత్రస్థాయిలో పర్యటించే సందర్భంలో అధికారులు దాని వలన ప్రజలకు జరిగే అనార్థాలపై అవగాహన కల్పించాలన్నారు. రాజేంద్రనగర్‌లో ఉన్న 24 పార్కులు కబ్జాకు గురి కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఅండ్‌డీ వేస్ట్‌పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు తమ దగ్గర ఉన్న ఫైళ్లను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నైట్‌షెల్టర్లు ఉన్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని వార్డు సిబ్బందిని ఆదేశించారు. రాజేంద్రనగర్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా 17 సంవత్సరాల నుంచి గైర్హాజరు కాకుండా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్యను మేయర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చనజయప్రకాష్, జోనల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ జగన్, ఏఎంసీ పద్మావతి, వార్డు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కు స్థలాల వివరాలు కార్యాలయానికి పంపించండి

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ జనచైతన్య వెంచర్‌లోని పార్కు స్థలాల వివరాలను తన కార్యాలయానికి పంపించాలని మేయర్ విజయలక్ష్మి ఉప కమిషన్ జగన్‌ను ఆదేశించారు. వెంచర్‌లోని పార్కు స్థలాలు కబ్జాకు గురవుతున్నాయంటూ మాజీ కౌన్సిలర్ కె.ఎస్.దయానంద్ రాజేంద్రనగర్ వార్డు కార్యాలయానికి తనిఖీకి వచ్చిన మేయర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అక్కడే ఉన్న ఉప కమిషనర్‌ను వివరాలను అడగగా సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని పార్కులు కబ్జాకు గురయ్యాయి, వాటి ప్రస్తుత పరిస్థితి , అనుమతులు ఎవరిచ్చారు.. ఇంటి నెంబర్లు ఎవరు ఇచ్చారు తదితర పూర్తి వివరాలను పంపించాలని ఆదేశించారు. కమిషనర్ జగన్ డబ్బులు తీసుకుని అనుమతులు ఇచ్చారంటూ కె.ఎస్.దయానంద్ మేయర్‌కు ఫిర్యాదు చేశారు. జనవరి 11న సాక్షిలో 'కనిపిస్తే కబ్జా' అనే శీర్షికతో ప్రచురించిన కథనాన్ని దయానంద్ మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు.

పూర్తయిన మొదటి విడత ఈవీఎంల చెక్కింగ్

రాజేంద్రనగర్: రంగారెడ్డి జిల్లా పరిధిలోని శాసన సభ బూత్‌లకు చెందిన ఫస్ట్ లెవల్ చెక్కింగ్ గురువారం ముగిసింది. 20 రోజులుగా జిల్లా పరిధిలోని దాదాపు 5 వేలకు పైగా బూత్‌లకు చెందిన ఈవీఎంలను పరిశీలించారు. ప్రతి ఈవీఎంలను పరిశీలించడంతో పాటు మాక్‌పోలింగ్‌ను నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులతో మాక్‌పోలింగ్ చేపట్టి వారి ముందే ఓట్లను లెక్కించారు. పూర్తిగా పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధుల సంతకాలతో ఫస్ట్ లెవల్ చెక్కింగ్‌ను పూర్తి చేసి సీల్ వేశారు. 20 రోజులుగా ఈ పరిశీలనను జిల్లా కలెక్టర్, డీఆర్‌ఓల ఆధ్వర్యంలో ఈ పరిశీలన కొనసాగింది. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు ఈ పరిశీలన కొనసాగింది. గత 8 సంవత్సరాల క్రితం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల కోసం భవనాన్ని నిర్మించి ఇందులో భద్రపరిచారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శాసన సభతో పాటు పార్లమెంటుకు చెందిన ఈవీఎంలను ఈ గోదాములో భద్రపరిచారు.

సమస్య పరిష్కారానికి కృషి



మణికొండ: మణికొండ మున్సిపాలిటీ నుంచి ఓయూ కాలనీ వైపు వెళ్లే ప్రధాన రోడ్డులో నిలిచిన మురుగునీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, హుడా కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు గురువారం వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించి మురుగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మురుగునీరు నిలిచిన స్థలం జీహెచ్ఎంసీ పరిధిలోకి వస్తుందని, షేక్‌పేట కార్పొరేటర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.బీరప్ప, నాయకులు వినోద్, రాములు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన 9 మందికి జైలు

రాజేంద్రనగర్: వివిధ కేసుల్లో పట్టుబడ్డ వారికి రాజేంద్రనగర్ కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మద్యం తాగి వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడిన తర్వాత వాహనాలు నడిపిన వారికి రాజేంద్రనగర్ కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్షణ విధిస్తూ తీర్పు చెప్పింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఎన్.బోసికిరణ్ ఆధ్వర్యంలో 23 మందిపై చార్జ్‌షీట్ నమోదు చేసి వారిని 3వ స్పెషల్ ఎంఎం కోర్టులో మెజిస్ట్రేట్ నజీరుద్దీన్ షా ముందు హాజరుపరిచారు. కోర్టులో హాజరు పరిచిన 23 మందిలో 9 మందికి జైలు శిక్ష విధించారు. ఇద్దరికి ఐదు రోజులు, ఒకరికి నాలుగు రోజులు, నలుగురికి మూడు రోజులు, ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. మిగిలిన వారికి జరిమానా విధించారు.

రాత పుస్తకాల పంపిణీ

మణికొండ: శ్రీశారదా సేవా ట్రస్టు సభ్యులు మణికొండ క్వార్టర్స్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రాత పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు పి.శారద, ప్రసూనాంబ, శ్రీలక్ష్మి, టి.త్యాగరాజు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు మన వంతు సహకారాన్ని అందిస్తే వారు జీవితంలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. అలాంటి వారే రాబోయే రోజుల్లో మరింత మందికి ఇలాంటి సహాయాలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.జ్యోతి, వెంకట్‌రెడ్డి, సుబ్రహ్మణ్యశాస్త్రి పాల్గొన్నారు



వేధింపులు తాళలేక గృహిణి బలవన్మరణం

రాజేంద్రనగర్: భర్త వేధింపులను భరించలేక ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. జడ్చర్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ (28)కు అదే ప్రాంతానికి చెందిన కవిత(22)తో గతేడాది వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ. 10 లక్షల నగదుతో పాటు 15 తులాల బంగారు ఆభరణాలు ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు. చంద్రశేఖర్ కాటేదాన్‌లోని ఆయిల్ కంపెనీలో పని చేస్తూ నేతాజీనగర్‌లో ఉంటున్నారు. పెళ్లి జరిగిన రెండవ నెల నుంచే అదనంగా రూ. 25 లక్షల కట్నం తీసుకురావాలని కవితను వేధిస్తున్నాడు. పెద్దల సమక్షంలో రెండుసార్లు పంచాయతీ పెట్టి రూ. 5 లక్షలు చంద్రశేఖర్‌కు అందించి మంచిగా చూసుకోవాలని తెలిపారు. చంద్రశేఖర్ నెల రోజుల పాటు బాగానే ఉండి మళ్లీ రూ. 20 లక్షలు కావాలంటూ వేధింపులకు దిగాడు. అదనపు కట్నం వేధింపులతో పాటు చంద్రశేఖర్‌కు మరో యువతితో అక్రమ సంబంధం ఉండడంతో ఇదే విషయమై భార్య కవితకు తెలిసి నిలదీసింది. అప్పటి నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. ఇంటికి రాకుండా చంద్రశేఖర్ ఆ యువతితోనే ఉంటున్నాడు. ఈ నెల 4వ తేదీన రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తన సోదరుడు యాగంటికి ఫోన్ చేసి తన బాధను తెలిపింది. అదే రోజు రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం చంద్రశేఖర్ విషయాన్ని గమనించి కవిత సోదరుడు యాగంటికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంది అంటూ సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మణికొండలో కళాశాల ఏర్పాటు చేయాలి



మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మణికొండ: మణికొండలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని కోరారు. మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కౌన్సిలర్లు వసంతరావు, నవీన్‌కుమార్, నాయకులు బి.శ్రీరాములు, జి.జయరాజ్, పి.సత్యనారాయణలు వారిని కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం 100–150 మంది మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పది ఉత్తీర్ణులవుతున్నారని అలాంటి ప్రాంతంలో జూనియర్ కళాశాల లేకపోవటంతో సగం మంది విద్యార్థులు అక్కడితోనే విద్యను ఆపేస్తున్నారన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి



వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్, ఉత్సవ కమిటీ సభ్యులు

రాజేంద్రనగర్: బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. బాబూ జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ జయంత్యుత్సవ కమిటీ అధ్యక్షుడు పలుగుచెరువు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పాల్గొని నివాళి అర్పించారు.



ఢిల్లీలో జగ్జీవన్‌రామ్ సమాధికి నివాళులర్పిస్తున్న నరేందర్

శంషాబాద్ రూరల్: బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఢిల్లీలోని ఆయన సమాధి వద్ద పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్‌పల్లి నరేందర్ నివాళులర్పించారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి



మైలార్‌దేవ్‌పల్లిలో..



శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



హైదర్‌గూడ చౌరస్తాలో..

రాజేంద్రనగర్: జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతిని గురువారం రాజేంద్రనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లలో ముఖర్జీ చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు.